క్లుప్తంగా

జాతీయ విద్యా దినోత్సవం

పి.గన్నవరం: జాతీయ విద్యా దినోత్సవాన్ని పోతవరం ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం కత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. భారత మొట్టమొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఉపాధ్యాయ నాయకులు మహ్మద్ ఇస్మాయిల్, బి.మల్లికార్జున్, జి.శ్రీనివాస్, సీహెచ్ భాగ్యవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రూ.25 కోట్ల రుణాలు అందించాం

మామిడికుదురు: యూనియన్ బ్యాంక్ పాశర్లపూడి బ్రాంచ్ ద్వారా రూ.25 కోట్లు రుణాలుగా అందించామని బ్రాంచ్ మేనేజర్ పి.వీరబాబు తెలిపారు. యూనియన్ బ్యాంక్ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ కార్యాలయంలో ఖాతాదారుల సమక్షంలో సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి కేక్ కట్ చేశారు. బ్రాంచ్ మేనేజర్ వీరబాబు మాట్లాడుతూ తమ బ్రాంచ్ ద్వారా రూ.10 కోట్లు డిపాజిట్లు సేకరించామన్నారు. బ్యాంకు ద్వారా అందిస్తున్న రుణాలను లబ్ధిదారులు సకాలంలో చెల్లించి బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రభుత్వ పథకాలైన ముద్ర, హౌసింగ్, పీఎంఈజీపీ, డ్వాక్రా రుణాలు అందిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. వీటితో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు, తోరం సూర్యభాస్కర్, వాకపల్లి వీరాస్వామి, బి.సత్తిబాబు, వేగి లక్ష్మీనారాయణ, ఏఎం జి.బాలకృష్ణ పాల్గొన్నారు.

పెరటి మొక్కల ప్రాజెక్ట్ ఎంపికపై హర్షం

సఖినేటిపల్లి: సఖినేటిపల్లిలంక ఉన్నత పాఠశాల తెలుగు టీచర్, ఏపీ ఎస్జీసీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గుండేపల్లి ప్రభావతి రూపకల్పన చేసిన పెరటి మొక్కల ప్రాజెక్ట్ జిల్లా స్థాయికి ఎంపిక కావడంపై సదరు పాఠశాలలోని సహచర టీచర్లు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సఖినేటిపల్లిలంక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం మల్లికార్జునరావు, సహచర టీచర్లు ఆమెను అభినందించారు. అమలాపురంలో డీఈవో కమలకుమారి చేతుల మీదుగా దీనిపై తగిన సర్టిఫికెట్ అందుకున్నట్టు ప్రభావతి తెలిపారు. కాగా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు రాష్ట్ర స్థాయికి ప్రాజెక్ట్‌ల ఎంపికకు జూరీ మెంబర్‌గా ఆమె వ్యవహరించడం కూడా సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ రూపకల్పనలో పాఠశాల ఫిజిక్స్ టీచర్ నరసింహారావు సహకారాన్ని కూడా వారు ప్రశంసించారు.

వైభవంగా లక్ష్మీనృసింహుని కల్యాణం

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో శుక్రవారం ఆర్జిత సేవగా స్వామివారి శాంతి కల్యాణం బహుళ ద్వాదశి తిథి నాడు అర్చకులు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయంలోని కల్యాణ మండపంలో ప్రత్యేక వేదికపై ఉత్సవమూర్తులను కొలువుదీర్చారు. అనంతరం స్వామివారి శాంతి కల్యాణం విష్వక్సేన పూజతో అర్చకులు ప్రారంభించారు. వేద మంత్రాలతోను, మంగళవాయిద్యాల నడుమ కనుల పండువగా ప్రధాన అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యాన అర్చకులు, వేద పండితులు ఈ కల్యాణం నిర్వహించారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తపేట: రానున్న రబీ సీజన్‌లో రైతులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను, కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పెదపూడి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో సమావేశాన్ని చైర్మన్ పెదపూడి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో తొలుత వ్యవసాయ అధికారులు ఖరీఫ్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో గోనె సంచులు ఆర్‌బీకేల ద్వారా సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు రైతులు ఆర్‌బీకేల ద్వారా జరపాలన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న స్ప్రేయర్లు, టార్పాలిన్లు, సబ్సిడీ పథకాలను రైతులు వినియోగించుకోవాలన్నారు.

సొంతింటి కల సాకారమే సీఎం లక్ష్యం

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి
- 165 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

ఆలమూరు: రాష్ట్రంలోని అర్హులైన నిరుపేద మహిళలందరి సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని బడుగువానిలంకలో శుక్రవారం అర్హులైన 165 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరా రాజు, పార్టీ నేతలు కర్రి నాగిరెడ్డి, దూలం సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా లక్షలాది మందికి ఇళ్ల పట్టాలను అందజేసి దశల వారీగా ఇళ్లను నిర్మించి సీఎం జగన్ మహిళలకు ఆడపడుచు కట్నంగా అందిస్తున్నారని కొనియాడారు. ఇళ్ల పట్టాను అందజేసిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున రూ.1.80 లక్షల రుణాన్ని అందించి ఇళ్ల నిర్మాణానికి సహకరిస్తామన్నారు. అలాగే వైఎస్సార్ జగనన్న కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలను కల్పించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇప్పటికే ఆలమూరులో అన్ని వసతులతో నిర్మించిన వైఎస్సార్ జగనన్న (యర్ర) కాలనీ నిదర్శనమన్నారు. అనంతరం పసుపు, కుంకుమ, గాజులు, నూతన వస్త్రాలతో ఇళ్ల పట్టాను ఆయన మహిళలకు అందజేశారు. ప్రజాభ్యుదయానికి, పేదరిక నిర్మూలనకు, మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్న సీఎం జగన్‌ను రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మండలంలో అర్హులైన 4467 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.



బడుగువానిలంకలో అర్హులైన మహిళలకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

ప్రతిపక్షాల విమర్శలు పట్టించుకోవద్దు

ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం జగన్‌పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారం, కల్లబొల్లి మాటలకు మోసపోవద్దని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి హితవు పలికారు.

కులమత, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలకు మంచి చేసే నాయకుడెవరో గుర్తించి ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, బూత్ కమిటీ మేనేజర్, ఏఎంసీ డైరెక్టర్ కటారి కమారి, డీటీ కె.జానకి రామయ్య, ఆర్ఐ ఎం.జానకిరాఘవ, కార్యదర్శి సుప్రియ, వీఆర్వో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మ ప్రచారోత్సవాల్లో కోలాహలం

మామిడికుదురు: ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా నగరం జాతీయ రహదారి పక్కన కొలువుదీరిన కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం పలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అప్పనపల్లి బాలబాలాజీ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం వైభవంగా జరిపించారు. ఆలయ ఈఓ జి.మాధవి, ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ పర్యవేక్షణలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగింపుగా ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన మండపంలో భక్తుల కోలాహలం నడుమ పలు ప్రత్యేక పూజలు జరిపించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనడం ద్వారా స్వామి వారి కరుణా కటాక్షాలకు పాత్రులు కావాలని వేద పండితులు మద్దాలి తిరుమల శింగరాచార్యులు, జె.సోమయాజులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జాలెం రమణకుమారి, వైఎస్సార్ సీపీ నేత కొండేటి వెంకటేశ్వరరావు, ట్రస్టు బోర్డు సభ్యులు చిట్టాల సత్తిబాబు, బత్తుల విజయగంగారత్నం, కొమ్ముల సూరిబాబు, గూటం శ్రీను పాల్గొన్నారు.



నగరంలో నిర్వహిస్తున్న బాలబాలాజీ స్వామి కల్యాణం

విద్యుత్ పోల్ మార్చాలని వినతి

సఖినేటిపల్లి: మండలంలోని మోరి గుత్తివారి మెరకలో ఓ ఇంటి ముంగిట ఉన్న పాత ఇనుప విద్యుత్ స్తంభం ప్రమాదంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. వర్షాలకు స్తంభం కింద భాగం అంతా మనిగిపోతోందని, ఆ సమయాల్లో స్తంభం ద్వారా విద్యుత్ ప్రవహించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా తాత్కాలికంగా రబ్బరు ట్యూబ్‌ను స్తంభం అడుగు భాగాన్న కట్టుకున్నట్టు వారు తెలిపారు. పిల్లలకు పొంచి ఉన్న ప్రమాద స్తంభాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

మామిడికుదురు: ఆదుర్రు వాడబోది మీడియం డ్రైన్‌పై ఉన్న అవుట్ ఫాల్ స్లూయిజ్ శ్లాబ్ శుక్రవారం ఒక్కసారిగా దిగబడిపోయింది. లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ స్లూయిజ్ శ్లాబ్‌పై నుంచి వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. ట్రాక్టర్ తొట్టి డ్రైన్‌లోకి వేలాడుతూ ఉండిపోయింది. ఈ ప్రమాదం నుంచి డ్రైవర్ త్రుటిలో తప్పించుకున్నాడు. చాలా కాలం నుంచి స్లూయిజ్ పరిస్థితి అధ్వానంగా ఉంది. శ్లాబ్ పాడైపోయింది. శ్లాబ్‌కు కాలం చెల్లడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు వాపోతున్నారు. పాడైపోయిన స్లూయిజ్ ఆధునీకరణకు ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పూరిల్లు దగ్ధం

అయినవిల్లి: మండలంలోని కొండుకుదురులో అబ్బిరెడ్డి సుబ్రహ్మణ్యంకు చెందిన ఇల్లు శుక్రవారం దగ్ధమైంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించి ఉండవచ్చని స్థానికులు తెలిపారు. కట్టుబట్టలతో సుబ్రహ్మణ్యం రోడ్డున పడ్డారు. రూ.లక్ష ఆస్తి నష్టం సంభవించినట్లు ముమ్మిడివరం అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

నిబంధనలు పాటించాలి

అంబాజీపేట: బాణసంచా విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ టి.మంగతాయారు అన్నారు. మండలంలో దుకాణాలు నిర్వహించే జెడ్పీ హైస్కూళ్లను శుక్రవారం తహసీల్దార్ పరిశీలించారు. అంబాజీపేట మండలంలో బాణసంచా విక్రయానికి 25 మంది వ్యాపారులు లైసెన్స్‌లకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. మాచవరం 15, పుల్లేటికుర్రు 6, ముక్కామల 4 బాణసంచా విక్రయాలకు దరఖాస్తులు వచ్చాయన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో విక్రయాలు జరుపుకోవాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విక్రయాలు జరిపితే వారి లైసెన్స్ రద్దు చేసి షాపును సీజ్ చేస్తామన్నారు.

ఆలమూరు: బాణసంచా వ్యాపారులు తప్పనిసరిగా నిబంధనలకు లోబడి విక్రయాలు జరపాలని త్రిసభ్య కమిటీ మండపేట ఫైర్ ఇన్‌స్పెక్టర్ జె.హనుమంతరావు, ఆలమూరు ఎస్సై ఎల్.శ్రీనునాయక్, డీటీ కె.జానకిరామయ్య తెలిపారు. మండలంలోని చెముడులంక, మడికి, చొప్పెల్ల, ఆలమూరు, చింతలూరు గ్రామాల్లో పర్యటించి దుకాణాల ఏర్పాటు స్థలాలను పరిశీలించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు చేపడతామన్నారు.

నావికాదళంపై విద్యార్థులకు అవగాహన

అయినవిల్లి: నావికాదళంపై ముక్తేశ్వరం కోనసీమ విద్యాశ్రమ్ పాఠశాల విద్యార్థులకు విశాఖపట్నం నావికాదళం లెఫ్టినెంట్ ఎల్‌కే శ్రవణ్‌కుమార్ చౌదరి శుక్రవారం అవగాహన కల్పించారు. దేశంలో ఐదు స్కూల్స్ నావికాదళం సభ్యులు అవగాహన కల్పించేందుకు అవకాశం వచ్చిందని అందులో తమ పాఠశాలను ఎంపిక చేసినట్లు పాఠశాల డైరెక్టర్ సీహెచ్‌వీవీ ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా లెఫ్టినెంట్ శ్రవణ్‌కుమార్, ఏఎల్ ఆర్‌కే వాసు స్కూల్స్‌లోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. నావికాదళంలో ఉద్యోగాల కోసం విద్యార్థులు ఇప్పటి నుంచి తర్ఫీదు తీసుకోవాలన్నారు. ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. అయితే విద్యార్థులు స్కిల్స్ పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కోనసీమ విద్యాశ్రమ్ పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ బీనాజాన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రజాభ్యుదయమే సీఎం జగన్ ఆకాంక్ష

ఆలమూరు: ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేస్తూ అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పని చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన దక్షత అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని మడికిలో శుక్రవారం ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, సర్పంచ్ యు.లక్ష్మీమానిక, పార్టీ నేతలు చెల్లుబోయిన శ్రీనివాసు, పడమట రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అడుగడుగునా అపూర్వ స్పందన లభించింది. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలు అడిగిన సమస్యలను పరిష్కరిస్తూ, భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తూ అంకితభావంతో ముందుకు సాగారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం జగన్‌ను రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఉందని వివరించారు. దళారీ వ్యవస్థ లేకుండా గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుని ఇంటికే నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తూ జీవన ప్రమాణాల పెంపునకు కృషి చేస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ నేతృత్వంలోని ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రామంలో సుమారు రూ.14.64 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



మడికిలో మహిళకు పథకాల బ్రోచర్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మడికిలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ప్రధాన రహదారిని రూ.60 లక్షలతో సీసీ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి భూమి పూజ చేశారు. అలాగే మడికి నుంచి బడుగువానిలంక వరకూ లంక భూములు నదీ కోతకు గురికాకుండా సుమారు రూ.100 కోట్లతో రక్షణ గోడ నిర్మించేందుకు చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఇప్పటికే రిలయన్స్ సంస్థ నుంచి రూ.42 కోట్లు మంజూరు చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, బూత్ కమిటీ మేనేజర్ నామాల శ్రీనివాసు, యు.సుందరం విజయం, సలాది శ్రీనివాసు, ఎం.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీటి సరఫరాకు చర్యలు

కొత్తపేట: నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పథకం కింద మండలంలోని వాడపాలెంలో రూ.89.80 లక్షలతో 60 వేల లీటర్ల రక్షిత మంచినీటి పథకానికి, పైపులైన్లు, ట్యాప్‌ల నిర్మాణానికి, స్థానిక ఏనుగులమహల్‌లో ట్యాంక్, పైపులైన్లు, ట్యాప్‌ల నిర్మాణానికి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన జేజేఎం స్కీమ్ కింద సురక్షిత తాగునీటి సరఫరాలో భాగంగా 5 గ్రామాల్లో 6.52 కోట్లతో మంచినీటి పథకాలు నిర్మించగా ప్రస్తుతం మరిన్ని పథకాలు నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలు ఏ స్థాయిలో అమలు జరుగుతున్నాయో అదే స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, జిల్లా పార్టీ సభ్యుడు బండారు కృష్ణమూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మట్టా బాబ్జి, ధర్మసత్రం చైర్మన్ బండారు ఉమేష్, రైతు సంఘం అధ్యక్షుడు పెదపూడి బాపిరాజు, గ్రామ యువజన విభాగం సభ్యులు బండారు లక్ష్మణ్, మోకా చిరు తదితరులు పాల్గొన్నారు.



వాడపాలెంలో రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

సంక్షేమాన్ని పేదలకు అందించిన ప్రభుత్వం



సఖినేటిపల్లిలో మహిళకు పథకాల బ్రోచర్ ఇస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

సఖినేటిపల్లి: రాష్ట్రంలో సంక్షేమాన్ని హక్కుగా పేదలకు అందించిన ఏకైక ప్రభుత్వం తమదేనని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శుక్రవారం సఖినేటిపల్లిలో ఎమ్మెల్యే రాపాక, అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి సీఎం జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ ఫలాలు వివరించే బ్రోచర్లను ఎమ్మెల్యే అందజేశారు. సాంకేతిక కారణాల రీత్యా అర్హులకు పథకాలు అందకపోతే వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు, జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, ఎంపీపీ వీరా మల్లిబాబు, ఎంపీటీసీలు నల్లి రత్నకుమార్, కట్టా వెంకాయమ్మ, కొల్లాబత్తుల శుభాకర్, కో ఆప్షన్ మెంబర్ బళ్ళ నోబుల్ ప్రభాకర్, సీనియర్ నాయకుడు కేఎస్ఎన్ రాజు, పార్టీ మండల ప్రెసిడెంట్ కుసుమ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలవాలి

- ఎమ్మెల్యేలు రాపాక వరప్రసాదరావు, చిట్టిబాబు
- క్లస్టర్ పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

మలికిపురం: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగించడానికి ప్రజలంతా మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు కోరారు. శుక్రవారం పడమటిపాలెంలో 'ఏపీకి జగనే ఎందుకు సీఎం కావాలంటే' అధికారులు నిర్వహించారు. గ్రామ స్థాయిలో జరిగిన అభివృద్ధిని, ప్రజలకు సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి గురించి ఎమ్మెల్యే వివరించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి మళ్లీ జగన్ సారథ్యం అవసరం

మామిడికుదురు: అభివృద్ధి, సంక్షేమం నిరాటంకంగా కొనసాగాలంటే రాష్ట్రానికి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యం ఎంతో అవసరమని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. లూటుకుర్రులో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామానికి రూ.21.91 కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం జరిగిందన్నారు. గతంలో ఎన్నడైనా ఒక గ్రామానికి ఇన్ని నిధులు వచ్చాయా! అని ప్రశ్నించారు. అటు అభివృద్ధి, ఇటు సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ప్రతి ఒక్కరూ జగన్‌కు బాసటగా నిలవాలని కోరారు. సెంటర్‌లో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కళిరెడ్డి అంజిబాబు, ఎంపీపీ కె.వనజకుమారి తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: మండలంలోని కె.ఏనుగుపల్లిలో శుక్రవారం సర్పంచ్ తోలేటి బంగారునాయుడు అధ్యక్షతన ఏపీకి సీఎం జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కె.ముంజవరంలో మండల జేసీఎస్ కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాల ఫ్లెక్సీని పార్టీ నాయకులు ఆవిష్కరించారు.

అయినవిల్లి: మరలా సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం అయినవిల్లి మండలం తొత్తరమూడి సచివాలయం-2 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. తొలుత సచివాలయం కార్యాలయం వద్ద డీబీటీ కింద ప్రజలకు అందించిన లబ్ధిని డిస్‌ప్లే ద్వారా ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో తొత్తరమూడి పెదపాలెంలో ఇంటింటికీ పర్యటించి ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు.



పడమటిపాలెంలో సంక్షేమ పథకాలకు వెచ్చించిన నిధుల బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

రాజోలు: రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్ విజయం ఖాయమని జెడ్పీటీసీ మట్టా శైలజ అన్నారు. శుక్రవారం చింతలపల్లి పంచాయతీ వద్ద వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం సర్పంచ్ మట్టా ప్రసన్నకుమారి అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం ద్వారా అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా గ్రామంలో లబ్ధి పొందిన వివరాల బోర్డును ప్రదర్శించారు.

ఆత్రేయపురం: మరలా సీఎంగా జగనన్నే ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, పార్టీ మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ ముదునూరి రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మండలంలోని లొల్లలో నిర్వహించారు. జెడ్పీటీసీ బోణం సాయిబాబు తదితరులు పర్యటించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అంబాజీపేట: ప్రతి కుటుంబానికీ రూ.50 వేలు నుంచి రూ.10 లక్షల వరకు సంక్షేమ లబ్ధి చేకూర్చి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తానున్నానంటూ భరోసా కల్పిస్తున్నారని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు అన్నారు. మాచవరం సచివాలయం-2లో చినబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జేసీఎస్ నాయకుడు కోట సత్తిబాబు ఇంటి వద్ద అభివృద్ధిపై చర్చించారు.



లూటుకుర్రు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

రావులపాలెం: గడచిన నాలుగేళ్ల కాలంలో సీఎం జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ఇంటింటికీ వివరించాలని, నిరంతరం ప్రజల్లో ఉంటూ సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ రాష్ట్రానికి సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని రావులపాలెం పార్టీ మండల బూత్ కన్వీనర్, మండల జేసీఎఫ్ కన్వీనర్ కర్రి గోవింద కృష్ణారెడ్డి కార్యకర్తలకు వివరించారు. శుక్రవారం రావులపాలెం సచివాలయం-1 పరిధిలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత సచివాలయం వద్ద డిజిటల్ బోర్డును నాయకులు ఆవిష్కరించారు. అమలు చేసిన కార్యక్రజుమాలను వివరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు టోపీలను, జెండాలను అందజేశారు. అక్కడ నుంచి రజక కమ్యూనిటీ భవనానికి చేరుకుని నాయకులు నిద్రకు ఉపక్రమించారు.

సఖినేటిపల్లి: అంతర్వేది దేవస్థానం సచివాలయం-1 వద్ద ఎంపీడీవో జి.భీమారావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం శుక్రవారం జరిగింది. జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, ఎంపీపీ వీరా మల్లిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. సంక్షేమం అమలులో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందన్నారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. తొలుత సచివాలయం-1 వద్ద గ్రామంలో ప్రత్యక్ష నగదు బదిలీ పథకంలో నగదు మొత్తం హైలెట్ చేస్తూ ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును సర్పంచ్ కొండా జాన్‌బాబు ఆవిష్కరించారు.

కొత్తపేట: మండలంలోని ఖండ్రిగలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ దూనబోయిన నవదీప అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ ఎం. గంగాధరరావు, మండల అధ్యక్షుడు ఎం.వీరభద్రరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించుకోవడం ద్వారా సరికొత్త స్వర్ణాంధ్రప్రదేశ్‌ను స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో అమలు జరిగిన సంక్షేమాన్ని డిస్‌ప్లే చేయగా ఎంపీపీ ఆవిష్కరించారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ

సీల్డ్ టెండర్ – బహిరంగ వేలము ప్రకటన

శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానం, చింతలూరు గ్రామం, ఆలమూరు మండలం

ఆర్.సి.నెం. 2/2022 — షెడ్యూలు — తేది.11.11.2023

వరుస నంబర్	పాట వివరము	ధరవత్తు సొమ్ము	వేలం పాట జరుగు ప్రదేశం తేది మరియు సమయం	షెడ్యూలు ఖరీదు
1	శ్రీ నూకాంబికా అమ్మవారి [illegible]	రూ.10,000/-	శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానము, చింతలూరు(గ్రా), ఆలమూరు(మం) తేది.22.11.2023, ఉదయం 11.00 గంటలకు	రూ.500/-

[illegible] ఫోన్ నంబరు: 9866077985, 9885514184. [illegible]

చింతలూరు 11.11.2023 — కార్యనిర్వహణాధికారి